COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది: నవంబరు 1, 2017.

# కనీస భద్రత కల్పించలేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

కనీస భద్రత కల్పించలేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) విధానాన్ని రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) డిమాండ్ చేస్తున్నది. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని నవంబరు 3, 4 తేదీలలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫాక్టో) తలపెట్టిన ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది. సిపిఎస్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రంలో 1,84,000 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెన్షన్ రద్దు చేసి, కనీస సామాజిక భద్రత లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం అమలు చేయడం అన్యాయం. పెన్షన్ ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణలలో భాగంగా సిపిఎస్ పథకాన్ని ప్రవేశపెట్టాయి. ఈ ఉద్యోగ వ్యతిరేక ప్రభుత్వ చర్యను సిపిఐ(యం) ఖండిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ఫండ్ రెగ్యులరేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ (పిఎఫ్ఆర్‌డిఏ)తో ఒప్పందం రద్దు చేసుకోవాలని, సిపిఎస్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి